బెట్టాలి. ఎక్కువ మందితో చందాలు కట్టించటం,ప్రకటనలు సేకరించి పంపటం,దాతలతో గ్రంథాలయాలకు, పాఠశాలలకు , కళాశాలలకు చందాలు కట్టించటం లాంటివి చేయాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

## హ్యూమనిస్ట్ యూత్

2010 లో మనం ఈ హ్యూమనిస్ట్ యూత్ విభాగాన్ని ప్రారంభించుకున్నాం. అయినా ఇంతవరకు దానిని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయలేక పోయాం. రాబోయే రెండేళ్లలోనైనా, ఈ విభాగం లోకి చురుకైన యువతను ఆహ్వానించి పటిష్టపరచాలి. ఆ దిశగా ప్రతి జిల్లా శాఖ ప్రయత్నం చేయాలి. అందుకొరకు, రాష్ట్ర శాఖ ఎప్పుడు ఎటువంటి సహకారం కావాలన్న ఇస్తుంది.

## హ్యూమనిస్ట్ సెంటర్

రంగారెడ్డి జిల్లా బాటసింగారంలో ఉన్న హ్యూమనిస్ట్ సెంటర్ మనకు శిక్షణా కేంద్రంగా ఉపయోగపడుతున్నది. అయితే, అది ఎల్లవేళలా తెరచి ఉండే విధంగా,ఉపయోగపడేవిధంగా చేసుకోవాలి. ఒక ఫుల్ టైమ్ కార్యకర్త స్వచ్ఛందం గా అక్కడ ఉండి,కార్య పర్యవేక్షణ చేయాలి. సంస్థ నియామాలను పాటిస్తూ ఆ పనిని చేయగల వారిని ఎవరినైనా సూచించమని కోరుతున్నాను.సెంటర్ ను నిరంతరం పనిచేయించ టానికి మీ నుండి సూచనలను ఆహ్వానిస్తున్నాను.

## స్వేచ్ఛాలోచన ప్రచురణలు & హ్యూమనిస్ట్ బుక్ క్లబ్

మానవవాద సాహిత్యాన్ని పాఠకులకు అందించటానికి 'స్వేచ్ఛాలోచన ప్రచురణలు'అనే విభాగాన్ని ఏర్పరచుకున్నాం. మనసంస్థ శ్రేయోభిలాషి ,ప్రముఖ హేతువాద,మానవవాద రచయిత అయిన ఇసనాక మురళీధర్ దానికి డైరెక్టర్.డి. హనుమంత రావు,బి. సాంబశివ రావు లు సభ్యులు. ఈ విభాగం ఇప్పటికి 5 ప్రచురణలు తెచ్చింది. అన్నీ పాఠకాదరణను పొందాయి. సత్యశోధన,మతం లేని మాన్యులు, ఇవీ వాస్తవాలు అనే పుస్తకాలు కన్నడం లోకి కూడా అనువదింపబడి, అచ్చువేయబడి ప్రచారంలో ఉన్నాయి. రూ.500/- చెల్లించి హ్యూమనిస్ట్ బుక్ క్లబ్ లోసభ్యులైన వారికి 50% తక్కువధరకే మన పుస్తకాలు అందిస్తున్నాం. దీనిలో సభ్యులు కా గోరే వారు , మేనేజర్ పి. అనంతరామయ్య (98496 78714)గారిని సంప్రదించవచ్చు. ప్రస్తుతం 62 మంది సభ్యులు ఉన్నారు.

## అందరికీ వందనాలు

మిత్రులారా!

మానవ వికాస వేదిక సంస్థాపరంగా ఎన్నో సంస్థల కంటే చిన్నదేఅయినప్పటికీ, అనేక విభాగాలతో పలు కార్యక్రమాలతో అందరూ మెచ్చే విధంగా నడుస్తోంది.అవసర సమయాల్లో అడిగినవెంటనే ఆర్థికంగా సహకరించే సభ్యులు, శ్రేయోభిలాషులు ఉండటం వల్ల ఇది సాధ్యమవుతున్నది. ఈ సందర్భం గ వారిలో ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. వారి సహకా రమే లేకపోతే సంస్థ పై కార్యక్రమాలను చేయగలిగేదికాదు. ఇకపై కూడా వారి సహకారం ఉండాలని సవినయంగా కోరుతూ ఈ నా కార్యదర్శి నివేదిక ను మీ ఆమోదం కోసం సమర్పిస్తున్నాను.

జై ఇన్సాస్!

నివేదిక సమర్పణ :

రొం టాల బుచ్చయ్య

తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి

మానవ వికాస వేదిక